

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

సోమవారం 08 డిసెంబర్ 2025 పేజీలు 8

# గ్రామాల్లో ఓట్ల యుద్ధం

## గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల ప్రచారం

- గ్రామాల్లో ఊపందుకున్న ప్రచారం
- 11న తొలి విడత ఎన్నికలు
- వలస ఓటర్లను రప్పించేందుకు నేతల ప్రయత్నాలు



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ఉమ్మడి నల్గొండ జిల్లాలో డిసెంబర్ 11న జరుగునున్న మొదటి దశ గ్రామపంచాయతీ ఎన్నికలతో పల్లెల్లో సందడి నెలకొంది. గెలుపే లక్ష్యంగా అభ్యర్థులు తమ అను యాయులతో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. అభ్యర్థులు తమ విజయం కోసం అభివృద్ధి వాగ్దానాలు చేస్తూనే ఓటర్లు లేవనెత్తిన సమస్యలకు సమాధానం చెబుతున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపు కష్టమని, బంధుత్వాలు, కులాలు వార్డుల వారిగా ఓటర్లను లెక్కించే పనిలో అభ్యర్థులు నిమగ్నమయ్యారు. అదేవిధంగా వలస వెళ్లిన ఓటర్లను స్వగ్రామానికి రప్పించుకునే ఏర్పాట్లు చేస్తున్నారు. చిన్నాచితక గ్రామపంచాయతీలకు 10 లక్షలకు పైగా ఖర్చు అయ్యే అవకాశం ఉంది. ఓటర్లకు డబ్బు, మద్యం పంపిణీతో పాటు ప్రత్యర్థి పార్టీ వ్యూహాలను ఎదుర్కోవడానికి అభ్యర్థులు లెక్కలు వేస్తు ముందుకు సాగుతున్నారు. ఈ సమయంలో పాలక , ప్రతిపక్ష పార్టీలు తమ బలాన్ని పెంచుకోవడానికి కండువాలను మార్పిడిని తీవ్రతరం చేశారు. నియోజక వర్గాల్లో పార్టీల మధ్య విభేదాలు అశాంతి నాయకుల కండవాల మార్పిడి ఉధృతంగా సాగుతుంది. గ్రామపంచాయతీ ఎన్నికలు సార్వత్రిక ఎన్నికలను తలపిస్తున్నాయి. చిన్నచిన్న గ్రామపంచాయతీలో అభ్యర్థులు పెద్దపెద్ద హామీలు ఇస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు ఇంటి పనులు, ఇతర ఆదాయ వనరులు ఏ మేరకు ఉంటాయో కనీస అవగాహన లేకుండా కొందరు అభ్యర్థులు హామీలతో పత్రాలు ముద్రించి పంచుతున్నారు. మరి కొంతమంది అభ్యర్థులు సొంత డబ్బులతో ప్రజలకు చేసే సేవల గురించి చెప్తున్నారు. అయితే అభ్యర్థులు చేస్తున్న వాగ్దానాలు, హామీలు చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. సాధ్యం కానీ, స్థాయికి మించి హామీలు ఇవ్వడమేంటని గ్రామ ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు ఎలాగైనా గెలిచి తీరాలని లక్ష్యంతో ప్రచారం ముమ్మరం చేశారు. మొదటి విడత ఈనెల 11న, రెండో విడత 14న, మూడో విడత ఎన్నికలు 17న (మిగతా వార్త 2వ పేజీలో)

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

## సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేపట్టాలి
## జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** గ్రామ పంచాయితీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత పోలింగ్ జరిగే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.
ఆదివారం మొదటి విడత పోలింగ్ జరిగే' 6' మండలాల్లో భాగంగా యాదగిరిగుట్ట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటర్లను గుర్తించి వీరికి బ్యాలెట్ పేపర్ ఇవ్వాలని తిరిగి సదరు ఓటరు తన ఓటు బ్యాలెట్ పేపర్ ను బాక్సులో వేసే వరకు పిఓలు గమనించాలన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బాగంగా ఈ నెల 11న మొదటి విడత '6' మండలాల్లోజరిగే పోలింగ్ కేంద్రాలకు ముందు రోజు అవసరమైన మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఎక్కడ ఏర్పాటు చేశారని, డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అనివసతులు ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన మెటీరియల్ మొత్తం వచ్చిందా అని (మిగతా వార్త 2వ పేజీలో)

# కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం అప్పుల పాలు

- కాంగ్రెస్ ప్రభుత్వం భూములు అమ్మి ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారు.
- తెలంగాణలో మార్పు లేదు.. కేసీఆర్ పోయిండు.. రేవంత్ వచ్చిండు
- కేసీఆర్ హయాంలో నియంత పాలన కొనసాగింది
- తెలంగాణ కలలన్నీ కెసిఆర్ కుటుంబానికి బలయ్యాయి
- ఇచ్చిన 6 గ్యారంటీలు ఏ వర్గానికి ఉపయోగ పడ్డాయి
- రేవంత్ రానున్న రోజుల్లో ప్రజాగ్రహానికి మూల్యం చెల్లించక తప్పదు
- ఏ మొహం పెట్టుకుని వారోత్సవాలు జరుపుకుంటున్నారు
- రాబోయే రోజుల్లో బిజెపి కాంగ్రెస్ పై పోరాటం చేస్తాం
- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి



**నలగొండ ప్రతినిధి,మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి, భూములమ్మి ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నారని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ఆరోపించారు.ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో మార్పు లేదని,కేసీఆర్ పోయిండు,రేవంతు వచ్చిండన్నారు.కెసిఆర్ హయాంలో నియంత పాలన కొనసాగిందని ఆయన అన్నారు. ఆర్ గ్యారంటీలు ఏ ఒక్క వర్గానికి ఉపయోగపడ్డాయో,ఏ మొహం పెట్టుకొని వారోత్సవాలు జరుపుకుంటున్నారని ఎద్దేవా చేశారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కేసీఆర్ హయాంలో ఏ విధంగా ఉందో రేవంత్ ప్రభుత్వంలో అదేవిధంగా ఉందని చెప్పారు. రేవంత్ ప్రభుత్వం రానున్న రోజుల్లో ప్రజాగ్రహానికి గురికాక తప్పదు అన్నారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పై రాజీలేని పోరాటం నిర్వహిస్తామన్నారు.బి ఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ కూడా అదే పద్ధతిలో పాలన సాగిస్తుందన్నారు.కెసిఆర్ కేంద్రీకృతమైన అవినీతికి పాల్పడ్డాడని,రేవంత్,మంత్రులు వికేంద్రీకృత అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు.కేసిఆర్ కుటుంబం కేంద్రంగా ఏర్పడి అవినీతికి పాల్పడిందని అన్నారు. కెసిఆర్ తరహాలోరేవంత్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేల భాగస్వాములయ్యారని చెప్పారు.తెలంగాణ మంత్రివర్గంలో సమన్వయం లేదని,సమన్వయ పరచడానికి మంత్రివర్గ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. కెసిఆర్ ఓ పెద్ద మేధావిగా చెప్పుకుంటే,రేవంత్ అంతకు మించిన స్థాయిలో ఉన్నాడని ఎద్దేవ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలలో ఏం సాధించిందని,ఇంకా మూడు సంవత్సరాలలో ఏం సాధిస్తారని ప్రశ్నించారు.ఎస్సీ,ఎస్టీల కుటుంబాలకు ఏం చేశారు, బీసీలకు లక్ష కోట్లు ఏమయ్యాయి,బీసీ డిక్లరేషన్ ఎక్కడ పోయిందని విమర్శించారు.రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని, విద్యా భరోసా కార్స్ ఎప్పుడు అమలు చేస్తారని,రైతులు పండించే10 రకాల పంటలకురూ.500 బోనస్ ఉత్త మాటగానే మిగిలిందన్నారు. రేవంత్ ప్రభుత్వం విపరీతంగా భూ దండాలు నిర్వహిస్తుందని, కెసిఆర్ కేంద్రీకృతమైన అవినీతికి పాల్పడ్డాడు అన్నారు.రేవంత్ దిగజారి అదే బాటలో నడుస్తున్నాడని ఆరోపించారు. తెలంగాణలో పెద్ద ఎత్తున కేసీఆర్ భూములు అమ్మాడని, భూములు అమ్మాడని,అదే బాటలో రేవంత్ అమ్ముతున్నాడని, భూములు అమ్మనిదే కాంగ్రెస్ ప్రభుత్వానికి పూట గడవడం లేదని చెప్పారు. మద్యం దందాతో ప్రభుత్వం నడుస్తుందని,విపరీతంగా బెల్ట్ షాపులు పెరిగిపోయాయని, మద్యంతో రాష్ట్రానికి 70 వేల కోట్ల ఆదాయం వచ్చిందని,ఎవరి కొంపలు ముంచుతారన్నారు. ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందని, (మిగతా వార్త 2వ పేజీలో)

# బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలి



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పెద్ద కందుకూరు గ్రామంలో తమ పార్టీ బలపరిచిన గుండ్లపల్లి మంగ వెంకటేష్ గౌడ్ భారీ మెజార్టీతో గ్రామ ప్రజలు గెలిపించాలని డిసిసిబి ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ బలపరిచిన పెద్ద కందుకూరు గ్రామ టిఆర్ఎస్ అభ్యర్థి గుండ్లపల్లి మంగ వెంకటేష్ గౌడ్ గెలుపును కోరుతూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ చాలా కాలంగా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. గ్రామంలో మహిళలకు చీరలు పంచడంతోపాటు, యువకులకు, విద్యార్థులకు, గ్రామస్తులకు అనేక రకాలుగా సేవ కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా గ్రామంలో ఆడపడుచుల పెళ్లిలకు ఆర్థిక సహాయం చేస్తున్నారని ఎవరైనా ఆపదలో ఉంటే వారిని ఆర్థికంగా ఆదుకొని వారికి అండదండగా నిలబడుతున్నారని అన్నారు. సేవా గుణం ఉన్నటువంటి గుండ్లపల్లి వెంకటేష్ గౌడ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు గెలిపిస్తేనే గ్రామంలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. పెద్ద ఎత్తున విజయం సాధించడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం గుళ్ళపల్లి మంగ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ తమను ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే గ్రామంలో పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. తాము అనేక సంవత్సరాలుగా గ్రామస్తులకు సేవా కార్య క్రమాలు చేస్తున్నామని తమ సేవలను గుర్తించి తమకు గ్రామస్తులు సహకరించాలని కోరారు.

## నూతన కమిటీ ఎన్నిక



**మోత్కూర్, మేజర్ న్యూస్:** డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం నాలుగు సంవత్సరాలు పూర్తిచేసుకుని ఐదో సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా ఆదివారం ఆ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు డిఫెన్స్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గుమిడెల్లి పరుశురాములు తెలిపారు. ముఖ్య సలహాదారులుగా అన్నందాస్ మత్స్యగిరి, ఉపాధ్యక్షులుగా కేసగల్ల రాజు, ప్రధాన కార్యదర్శిగా పల్లె నవీన్, సోషల్ మీడియా ఇంచార్జ ఎర్రవెల్లి పరుశురాములు ను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు గడ్డం స్వామి, కోశాధికారి ముకర్ల రామకృష్ణ పాల్గొన్నారు.

## ప్రచారాన్ని ప్రారంభించిన బిఆర్ఎస్ అభ్యర్థి కిషన్ నాయక్



**చింతపల్లి, మేజర్ న్యూస్:** చింతపల్లి మండలం ప్రశాంతపురం తండాకు చెందిన బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కేతావత్. కిషన్ నాయక్ ఇంటింటికి తిరిగి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు అభినందించారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ . భిల్య.నాయక్ సంఘీభావం ప్రకటించారు. యువకుడైన కిషన్ ను గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. జగన్, గోవర్ధన్ , శ్రీను ,మహిళలు ,బిఆర్ఎస్ నాయకులు , కిషన్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే ఇస్కబావి గూడెం అభివృద్ధి



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన తోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని ఇస్కబావిగూడెం గ్రామపంచా యతీ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కల్లూరి అనిత వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం తన మద్దతుదారులతో కలిసి ఇంటిటా ప్రచారంనిర్వహించారు. ఈ సందర్భంగా కల్లూరి అనిత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనను ప్రజలు నమ్మి సర్పంచ్ గా అవకాశం ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అండ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి సహకారంతో గ్రామ పంచాయతీని అన్ని రంగాలలోఅభివృద్ధి దిశగాతీసుకెళ్తానన్నారు. స్థానిక ఎమ్మెల్యే చొరవతో గ్రామంలో చేసిన అభివృద్ధితో గ్రామ ప్రజలలో ఆశలు పెరిగాయని, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతోనే గ్రామపంచాయతీ సర్పంచ్ గా బరిలోకిదిగాననిఆమెతెలిపారు. గ్రామ ప్రజలు డిసెంబర్ 14న జరిగే ఎన్నికలలో ఉంగరం గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి

**తిరుమలగిరి మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని బండ్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండ గణేష్ అన్నారు. ఆదివారం దుబ్బ తండాలో ఇంటిటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ బీసీ బిడ్డను,యువకుడిని ప్రజలు నమ్మి అవకాశం ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అండతో గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తాను అని గణేష్ అన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే మందుల సామేలు చొరవతో అభివృద్ధి పట్ల గ్రామ ప్రజల్లో ఆశలు పెరిగాయని, ఆ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతోనే బరిలోకి దిగానని తెలిపారు.గ్రామ ప్రజలు డిసెంబర్ 11న రింగు గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిలాల్, సీనియర్ నాయకులు కందుకూరి లక్ష్మయ్య, దానయ్య, నరసింహ,మాజీ సర్పంచ్ అంజయ్య,నాగరాజు పాల్గొన్నారు.

## చిలుకూరు మండలంలో ఐదు గ్రామాలు ఏకగ్రీవం











**చిలుకూరు, మేజర్ న్యూస్:** పంచాయతీ ఎన్నికల్లో భాగంగా చిలుకూరు మండలంలో 17 గ్రామ పంచాయతీలకు గాను ఐదు గ్రామ పంచాయతీల సర్పం చులు ఏకగ్రీవమైనట్లు ఎంపీడీవో గిరిబాబు తెలిపారు. మాధవ గూడెం సర్పంచ్ గా వీరబాబు, ( బి ఆర్ ఎస్ )రామచంద్ర నగర్ సర్పంచ్ గా పాయిలి నాగ రాజు,( కాంగ్రెస్) సీతల తండా సర్పంచిగా భానోత్ కృష్ణ,( కాంగ్రెస్) చిన్నారి గూడెం సర్పంచ్ గా మాతంగి నాగేశ్వరరావు,( కాంగ్రెస్) కొమ్ము బండ తండ సర్పంచ్ గా మాలోత్ విజయలక్ష్మి చంద్రు నాయక్, ( కాంగ్రెస్)లు ఏకగ్రీవమ య్యాయని తెలిపారు. వాటితోపాటు 1,508 వార్డులకు గాను 40 వార్డులు ఏకగ్రీవం అయ్యాయని అన్నారు. మిగతా వాటికి ఈనెల 14న ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## నన్ను గెలిపిస్తే. సింగారం తండాను అభివృద్ధి చేస్తా



**తుంగతుర్తి, మేజర్ న్యూస్:** తుంగతుర్తి మండల పరిధిలోని సింగారం తండాలో తనను సర్పంచిగా గెలిపిస్తే 15 గ్యారెంటీలు అమలు చేస్తానంటూ సింగారం తండా గ్రామ బీఆర్ఎస్ పార్టీఅభ్యర్థి గుగులోత్ నాగు నాయక్ ప్రజలకు హామీ ఇస్తున్నారు. ఈ మేరకు వంద రూపాయలు నాన్ జ్యూడిషియల్ బాండు పేపర్ పై హామీలు ప్రింట్ చేసి ప్రజలకు పంచుతున్నారు. హామీలు1-10 వ తరగతి చదువుకున్న విద్యార్థులకు ఉచిత పుస్తకాలు సింగారం తండా నుండి భూక్య శ్రీను పొలం వరకు రోడ్డు పోయిస్తాను మండికుంట తండకు ప్యూరిఫైర్ వాటర్ ప్లాంట్ ఇప్పిస్తా (ప్రజలందరికీ ఉచిత నీరు అందిస్తాను), ఎల్లమ్మ తల్లి గుడి కట్టిస్తాను, క్రిస్టియన్ సోదరులకు మేని చర్చి కట్టిస్తానులతోపాటు బాండు పై గల మిగతా హామీలను ఎలాంటి అవినీతి పాల్పడకుండా పైన ఉన్న హామీలు అన్ని ఒక సంవత్సరంలోపు అన్ని అమలు చేస్తాను అని హామీ ఇస్తున్నాను అలా చేయకపోతే సంవత్సరం వరకు రాజీనామా చేస్తాను అని అన్నారుఈ ఒకసారి అవకాశం ఇచ్చి ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారితో గెలిపించాలని ప్రజలను కోరారు.

## తోపుచర్లని అభివృద్ధి పథంలోనిలుపుతా



**మిర్యాలగూడ, మేజర్న్యూస్:** ఈనెల 14న జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో తన ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించి గ్రామప్రజలకు సేవ చేసేఅవకాశం కల్పించినట్లయితే గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నిలుపుతానని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నన్నేబోయిన పార్వతమ్మ రమేష్ యాదవ్ గ్రామ ప్రజలను కోరారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా ఆదివారం ఆమె మూడు నాలుగు ఐదు ఆరు వార్డులలో వార్డు అభ్యర్థులతో కలిసి ఇంటికి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ టిఆర్ఎస్ హయాంలోనే గ్రామాలఅభివృద్ధి చెందాయని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత బిఆర్ఎస్ పార్టీకి మాత్రమే దక్కుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూసేవ చేసే భాగ్యం కలిగించాలనిఆమె ఓటర్లను అభ్యర్థించారు.

## గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా: కొంక శంకర్

**మునుగోడు,మేజర్ న్యూస్:**



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారం, చల్మెడ గ్రామం వేమిరెడ్డి బ్రదర్స్ వేవిరెడ్డి సురేందర్ రెడ్డి,వేమిరెడ్డి జితేందర్ రెడ్డి ల ఆశీర్వాదంతో చల్మెడ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని చల్మెడ గ్రామం కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి కొంక శంకర్ ఓటర్లను అభ్యర్థించారు.ఆదివారం చల్మెడ గ్రామంలో వేమిరెడ్డి బ్రదర్స్ ఆశీర్వాదంతో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వేమిరెడ్డి బ్రదర్స్ తో కలిసి తన గుర్తు ఉంగరం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.అనంతరం వారు మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ముఖ్యముగా గ్రామంలో తాగునీరు, సీసీ రోడ్లు,మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు.ప్రజా పాలనలో గ్రామం మరింత అభివృద్ధి చెందాలంటే కొంక శంకర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలి

**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** గ్రామాల్లో ఎన్నికలు శాంతియుత వాతావరణం లో జరిగేలా ప్రజలు ఎన్నికల్లో నిలబడిన అభ్యర్థులు సహకరించాలని యాదగిరి గుట్ట సిఐ భాస్కర్ కోరారు స్థానిక ఎన్నికల సందర్భంగా ఆయన పలు విషయా లను మీడియాకు తెలియజేశారు వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్నికలు ప్రజా స్వామ్య పండుగ గ్రామంలో శాంతిభద్రతలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ నియ మాలు పాటించాలని యాదగిరిగుట్ట పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఎన్నికలు శాంతియుతంగా జరగాలి. ఎవ్వరూ గొడవలకు పాల్పడ రాదు. ఓటు కొనడం–అమ్మడం చట్టపరంగా పెద్ద నేరం. ఎక్కడైనా ఇటువంటి ప్రయత్నాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలి. రాత్రివేళ గుంపు లుగా తిరగడం, మద్యం సేవించి గొడవలు చేయడం పూర్తిగా నిషేధం. రాజకీ య ఒత్తిడి, బెదిరింపులు, బలవంతపు చర్యలు ఎవరూ చేయరాదు. జరిగితే వెంటనే ఫిర్యా దు చేయాలి. సోషల్ మీడియాలో పుకార్లు, రెచ్చగొట్టే పోస్టులు, తప్పుడు వార్తలు –వీడియోలు పంచితే చట్టపరంగా చర్యలు తప్పవు. పోలీసులు చేసే పహారా మీ భద్రతకోసం. ఎటువంటి సమస్య వచ్చినా వెంటనే 100 లేదా 8712662806 కు సమాచారం ఇవ్వాలి. యువత శాంతిభద్రత పరిరక్షణలో ముందుం డాలి. ప్రలోభాలు, రెచ్చగొట్టే సందేశాలు చూసి ఆవేశానికి లోనుకాకండి. కూడళ్ల వద్ద గుంపులుగా నిలబడడం, గొడవలకు దిగడం నేరం. కేసులు పడితే భవిష్యత్తులో ఉద్యోగాలు, పాస్‌పోర్ట్, విదేశీ అవకాశాలపై ప్రభావం ఉంటుంది. బైండ్ ఓవర్ పడినవారికి భవిష్యత్తులో చిన్నగొడవ జరిగినా పెద్ద కేసుగా మారే అవకాశం ఉంటుంది జాగ్రత్తగా ఉండాలి. మహిళల భద్రత కోసం ప్రత్యేక పోలీస్ పహా రాలు ఏర్పాటు చేశారు. అసభ్య ప్రవర్తన, వేధింపులు, బెదిరింపులు ఏవైనా జరిగితే వెంటనే తమకు ఫిర్యాదు చేయాలి. పోలింగ్ కేంద్రాల్లో మహిళల కో సం ప్రత్యేక సహాయక బృందాలు ఉంటాయి. ఎలాంటి సంకోచం లేకుండా సహాయం కోరండి. ఎన్నికల ప్రచారం, సమావేశాలు, ర్యాలీలు అనుమతుల్లో పేర్కొన్న పరిమితులలో మాత్రమే చేయాలి. కులం, మతం, వర్గాల ఆధారంగా ప్రచారం చేయడం, ద్వేషపూరిత వ్యాఖ్యలు చేయడం నిషేధం. రాత్రి అర్ధరాత్రి తర్వాత సౌండ్‌తో ప్రచారం చేయరాదు. మీటింగ్‌లకు ముందుగా అనుమతి



తప్పనిసరి. ఓటర్లకు డబ్బు, మద్యం, బహుమతులు ఇవ్వడం పెద్ద నేరం %–% అభ్యర్థిత్వం రద్దు అయ్యే అవకాశం ఉంటుంది.. ప్రచార వాహనాలు, సౌండ్ బాక్స్‌లను అనుమతులకు అనుగుణంగా తనిఖీకి సిద్ధంగా ఉంచాలి. ప్రత్యర్థులను రెచ్చగొట్టే చర్యలు పూర్తిగా నిషేధం. ఇళ్లకు వెళ్లి ఓటర్లను బెదిరించడం, ఒత్తిడి చేయడం, మానసిక ఒత్తిడి పెట్టడం చట్టపరంగా నేరం. పోలింగ్ కేంద్రాల వద్ద గుంపులు ఏర్పరచి వాతావరణాన్ని దెబ్బతీయరాదు. ఓటర్లను తంలించడం, నియంత్రించడం, వారి ఓటు స్వేచ్ఛపై ప్రభావం చూపడం నేరం. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే అభ్యర్థులపై విచారణ, కేసులు, అభ్యర్థిత్వ రద్దు వంటి చర్యలు జరుగుతాయి. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం, రెచ్చగొట్టే వీడియోలు పెడితే ఐటీ చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటారు. ఎవరైనా 50,000 రూపాయలకు మించి నగదు తీసుకెళుతున్నప్పుడు తప్పనిసరిగా ఆ నగదుకు సంబంధించిన ఆధారాలు వెంట పెట్టుకోవాలి. లేకపోతే ఎన్నికల నియ మావళి ప్రకారం పోలీసులు ఆ నగదును సీజ్ చేస్తారు.ఎన్నికలు ప్రజల కోసం శాంతిని కాపాడండి, నిబంధనలు పాటించండి, తప్పు చేసిన వారిని భయపడకుండా పోలీసులకు తెలియజేయండి అని కోరారు.

## ఇద్దరూ బిఆర్ఎస్ నాయకులపై వేటు



**మునగాల, మేజర్ న్యూస్:** మునగాల మండల పరిధిలోని మాధవరం గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేస్తూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అనుకూలంగా ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఏలక వెంకట రెడ్డి, మాధవరం గ్రామ శాఖ అధ్యక్షులు ధార వెంకన్న లను కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తొగర్ రమేష్ ఆదివారం పత్రికా ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఏ పదవిలో ఉన్న నిర్ధాక్షణంగా పార్టీ నుండి బహిష్కరిస్తామని హెచ్చరించారు.

## వార్డు అభివృద్ధికి కృషి చేస్తా.. ఆశీర్వదించి గెలిపించండి



**బీబీనగర్,మేజర్ న్యూస్:** 11వ వార్డు అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని తనను ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 11వ వార్డు సభ్యులు నెల్లుట్ల శ్రీశైలం అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా 11వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11వ వార్డులో మౌలిక వసతులు కల్పించి ఆదర్శ వార్డు గా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు.గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ నెల్లుట్ల చంద్రవాస్, నాయకులు పేరబోయిన బసవరాజ్, నెల్లుట్ల సుధాకర్,నెల్లుట్ల సాయి, శ్రీకాంత్, వెంకటేష్,పాల్గొన్నారు.

## ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి ఆర్డీవో కృష్ణారెడ్డి



**మోత్కూర్,మేజర్ న్యూస్:** మోత్కూర్ మండలంలో 3 వ విడత ఈనెల 17 న జరగనున్న సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను సజావుగా, పారదర్శకంగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్.డి ఓ ఎం. కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన స్టేజి 2 ఆఫీసర్ల శిక్షణ తరగతులలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ నాయకులకు, సర్పంచ్, వార్డులకు పోటీచేసే అభ్యర్థులకు ఏలాంటి ప్రలోభాలకు లొంగవద్దని, ప్రతి అంశాన్ని ప్రజలకు,సవిరంగా వివరించాలని ఆదేశించారు. ఎన్నికల నియమావళిని అందరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలాజీ, తహశీల్దార్ పి. జ్యోతి, ఎంపిఓ పి జనార్ధన్ రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నన్ను గెలిపిస్తే. సింగారం తండాను అభివృద్ధి చేస్తా



**తుంగతుర్తి, మేజర్ న్యూస్:** తుంగతుర్తి మండల పరిధిలోని సింగారం తండాలో తనను సర్పంచిగా గెలిపిస్తే 15 గ్యారెంటీలు అమలు చేస్తానంటూ సింగారం తండా గ్రామ బీఆర్ఎస్ పార్టీఅభ్యర్థి గుగులోత్ నాగు నాయక్ ప్రజలకు హామీ ఇస్తున్నారు. ఈ మేరకు వంద రూపాయలు నాన్ జ్యూడిషియల్ బాండు పేపర్ పై హామీలు ప్రింట్ చేసి ప్రజలకు పంచుతున్నారు. హామీలు1–10 వ తరగతి చదువుకున్న విద్యార్థులకు ఉచిత పుస్తకాలు సింగారం తండా నుండి భూక్య శ్రీను పొలం వరకు రోడ్డు పోయిస్తాను మండికుంట తండకు ప్యూరిఫైర్ వాటర్ ప్లాంట్ ఇప్పిస్తా (ప్రజలందరికీ ఉచిత నీరు అందిస్తాను),ఎల్లమ్మ తల్లి గుడి కట్టిస్తాను, క్రిస్టియన్ సోదరులకు మేని చర్చి కట్టిస్తాను లతోపాటు బాండు పై గల మిగతా హామీలను ఎలాంటి అవినీతి పాల్పడకుండా పైన ఉన్న హామీలు అన్ని ఒక సంవత్సరంలోపు అన్ని అమలు చేస్తాను అని హామీ ఇస్తున్నాను అలా చేయకపోతే సంవత్సరం వరకు రాజీనామా చేస్తాను అన్నారుఈ ఒకసారి అవకాశం ఇచ్చి ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారితో గెలిపించాలని కోరారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించాలి



**గుండాల, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వస్తాకొండూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ అమలు ఎండుతున్న గొంతులు పట్టించుకోని అధికారులు త్రాగునీటి సమస్యను పరిష్కరించండి మహా ప్రబో అంటూ ఆవేదన చెందుతున్నారు పలువురు గ్రామ ప్రజలు ఈసందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ గ్రామంలో త్రాగునీటి సమస్య కళ్ళకు కట్టినట్టు కనిపిస్తుంటే గ్రామ పంచాయతీ ఎన్నికలవేళ సర్పంచ్ అభ్యర్థులు ఓట్లు ఎలా అడుగుతారు అంటూ పలువురు అధికార పార్టీ నాయకులకు చురకలంటిస్తున్నారు గ్రామ ప్రజలు గత 40 సంవత్సరాల క్రితం నిర్మించిన మంచినీటి శుద్ధీకరణ కేంద్రం నేడు గ్రామ ప్రజల దహర్తి తీర్చేందుకు సరిపడా నీరు అందించలేక పోతుండడంతో గ్రామ ప్రజలు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు ఇప్పటికైనా స్థానిక ఆలేరు ఎమ్మెల్యే తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య స్పందించి ఎన్నికల ముందు పల్లెనిద్ర కార్యక్రమంలో గ్రామానికి బీర్ల ఫౌండేషన్ ద్వారా శుద్ధికర్ణ కేంద్రం మంజూరు చేస్తానని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటా



**తిరుమలగిరి మేజర్ న్యూస్:** మర్రి కుంట తండా గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలు చేస్తానని మరి కుంట తండా ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి ధరావత్ కల్పన సికిందర్ అన్నారు. ఆదివారం ఇంటింటి ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గతంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను యధాతధంగా చేపట్టి ఇంటింటికి ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలను చేరవేరుస్తానని, గ్రామాభివృద్ధి లక్ష్యంగా ఎన్నికల బరిలో దిగుతున్నానని ప్రజలు ఆశీర్వదించి అవకాశం కల్పించి గెలిపిస్తే.. గ్రామం కోసం తన సాయశక్తుల అభివృద్ధి కోసం పోరాడు తానని ఆశీర్వదించి కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.

## అవకాశం కల్పించండి




**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** గుండెపూరి గ్రామంలో యువకుడికి అవకాశం కల్పించాలని బిఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి బెడద మహేష్ గ్రామ ప్రజలను కోరారు. గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలు కత్తెర గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. నన్ను గెలిపిస్తే గామాన్నిఅని మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని అన్నారు. గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవా చేసుకుంటానని హామీ ఇచ్చారు.కత్తెరగుర్తుపై ఓటువేసి భారీమెజారిటీతో గెలిపించాలని కోరారు.

# గ్రామ అభివృద్ధి కోసం అధికార పార్టీ నాయకులను గెలిపించాలి

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ మట్ట ఊర్మిళ అంజయ్య గౌడ్, వార్డ్ సభ్యుల గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేయాలని బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్, ఎన్నికల సమన్వయకర్త కోరారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ బలపర్చిన నందనం గ్రామ సర్పంచ్ అభ్యర్థి మట్ట ఊర్మిళ అంజయ్య గౌడ్ కీ మద్దతుగా నిర్వహించిన కార్యకర్తల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాం గ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్య క్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు, భువనగిరి ఎంపీ, ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి ఈ రెండేళ్ల కాలంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పను లు చేయడం జరిగిందని అర్హులైన ప్రతీ ఒక్కరికీ పార్టీలకతీతంగా ఎటువంటి పక్షపాతం చూపకుండా సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేశారని చెప్పారు. గత పదేళ్లుగా ఎమ్మెల్యేగా పనిచేసిన మాజీ ఎమ్మెల్యే భువన గిరి నియోజకవర్గాన్ని ఏ మాత్రం అభివృద్ధి చేయలేదని విమర్శించారు. నందనం గ్రామ పంచాయతీ భవిష్యత్ లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. అధికార



పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాల్లో అభివృద్ధి పనులు మరింత వేగంగా జరిగి, ప్రజలకు అవసరమైన సేవలు, సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోకొండాపురం చంద్రమౌళి గ్రామ శాఖ అధ్యక్షులు, కొండాపురం ప్రసాద్, కొండాపురం బాలరాజ్, మట్ట సైదులు,కళ్లెం నరేష్, కే పార్వతమ్మ,సింగిరెడ్డి పెంటా రెడ్డి, సైదులు సమన్వయకర్త పిట్టల బాలరాజ్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి యువజన కాంగ్రెస్ నాయకులు ఎనగండ్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధికి కృషి చేస్తా.. ఆశీర్వదించి.. గెలిపించండి



**బీబీనగర్,మేజర్,న్యూస్:** 11వ వార్డు అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని తనను ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 11వ వార్డు సభ్యులు నెల్లుట్ల శ్రీశైలం అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా 11వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11వ వార్డులో మౌలిక వసతులు కల్పించి ఆదర్శ వార్డు గా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు.గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ నెల్లుట్ల చంద్రవాస్, నాయకులు పేరబోయిన బసవరాజ్,నెల్లుట్ల సాయి, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి నిత్య కళ్యాణం



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** విశ్వేశ్వరుడైన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పట్టు వి తాం బ రా లం ధరింపజేసి సుగంధ భరిత పుష్ప మాలల తో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్యకళ్యాణ మహో త్స వాన్ని శ్రీవారి వైభవో త్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ దనుల మధ్య అంగరంగ వైభవంగా స్వామివారి కల్యాణం నిర్వహించారు భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులయినారు ఆదివారం కూడా పలు వురు ప్రముఖులు భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## ఇంటింటి ప్రచారం చేసిన బిఆర్ఎస్ అభ్యర్థి



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :**నార్కెట్ పల్లి మండలం చెరువుగట్టు గ్రామ పంచాయతీ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సర్పంచి నడింపల్లి శ్రీను స్వామి శనివారం నాడు గ్రామంలో ప్రధాన వీధిలో గుండా గడపగడపకు ప్రచారం చేశారు. నల్గొండ జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, మాజీ సర్పంచ్ మాల్గా బాలకృష్ణ రమణ, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం
## మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి



**బీబీనగర్,మేజర్,న్యూస్:** గ్రామ అభివృద్ధి ప్రజా పాలన ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని మాజీ జడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పట్టణ కేంద్రంలోని పలు వార్డులలో మహిళలతో కలిసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పంజాల శ్రీనివాస్ గౌడ్ కు మద్దతుగా ఇంటింటికితిరుగుతూ ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ  కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి పేద కుటుంబం సంతోషంగా ఉందని అన్నారు. ప్రజా పాలనలో మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు.కాంగ్రెస్ బలపరిచిన పంజాల శ్రీనివాస్ గౌడ్ ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్ టంటం భార్గవ్,ఇస్లాం,పొట్ట వెంకటేష్, ఆకుల రఘు, పిట్టల శ్యామల,పాము కుంట్ల రామాంజనేయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తోటి ఎలక్ట్రిషన్ మిత్రుడికి ఆర్థిక సహాయం

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** తోటి ఎలక్ట్రిషన్ మిత్రుడు కొండ్ర రవి ప్రమాదవశాత్తు వాహనం ఢీకొని కాలు కు గాయాలు కావడంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనకు తోటి మిత్రులు ఖర్చుల నిమిత్తం గా 6,800 రూపాయలు. వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బోడ వెంకన్న గౌడ్, అధ్యక్షులు మర్రి యాదగిరి, ఉపాధ్యక్షులు బత్తిని రవి, కోశాధికారి కొప్పు అంజన్ కుమార్ గౌడ్, సహాయ కార్యదర్శి పాపిట్ల సత్తిరెడ్డి, ఆర్గనైజర్ పోగుల వీరబాబు, చంద్రశేఖర్ రెడ్డి, సభ్యులు ఉండ్రాతి శ్రవణ్ , పిచ్చిరెడ్డి, జగదీష్, మహేష్ పాల్గొన్నారు.

## జిల్లా ఉపాధ్యక్షునిగా పల్లా ప్రవీణ్ కుమార్ ఎన్నిక



**త్రిపురారం, మేజర్ న్యూస్:** గ్రామ పాలన అధికారుల సంఘం నల్గొండ జిల్లా ఉపాధ్యక్షునిగా త్రిపురారం మండలం మాటూర్ జిపివో పల్లా ప్రవీణ్ కుమార్ ఎన్నికైనట్లు ఆ సంఘం రాష్ట్ర నాయకులు లక్ష్మల నరసింహారావు, దాసరి వీరన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పల్లా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతు తన ఎన్నికకు సహకరించిన జిపివో లకు కృతజ్ఞతలు తెలిపి జీపీవోల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిజిఆర్ఎస్ఏ నాయకులు రామకృష్ణ,కుమార్ రెడ్డి జిపివో లు రూపరావు,నజీర్,శ్రీరాములు,దర్శ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## నరసింహాచార్యులకు అంతర్జాతీయ స్థాయిలో ఐకానిక్ అవార్డు



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :** దేశ రాజధానిన్యూడిల్లిలో ఆదివారం నాడు (బైరవీర్ సింగ్మార్గ్ సెక్టార్-2గోల్ మార్కెట్) మాంద్ర శ్రీఆంజనేయ స్వామి ఆదివారం నాడుదేవాలయం అర్చకులు డాఃబ్రహ్మ శ్రీఉత్తరపల్లి నరసింహచార్యులకు అంతర్జాతీయ స్థాయిలో తెలుగుసంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో అర్చక పౌరోహిత ఆధ్యాత్మిక రంగంలో చేసిన కృషి ఫలితంగా ఐకానిక్ అవార్డును ప్రదానం చేస్తునంటుగా ఆ సంస్థ అధ్యక్షులు డా.మాచవరం గౌరి శంకర్ తెలియ చేసిన్నారు. ఐతే డిల్లిలో చల్లి ఎక్కువగా ఉండడం వల్ల ఏయి ర్ పోర్ట్ సదుపాయాలు అగిపోవడం వల్ల అర్చకులు నరసింహచార్యులు పోవ డానికి ఇబ్బంది కారణాలవల్ల తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ వారు ఆ ఐకానికి అవార్డునునేరుగా ఇంటికిలేదా ఏదైన సంస్థద్వారా ఇస్తామని తెలియ చేశారు.

## ఒక్కసారి ఛాన్స్ ఇవ్వండి..గ్రామాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తాం



**నార్కట్ పల్లి, మేజర్ పల్లి:** గ్రామపంచాయతీ అభ్యర్థి జేరిపోతుల భరత్ గౌడ్ శనివారం నాడు ఆరోవార్డులో ఇంటింటి ప్రచారంపాల్గొని ముందు ఆరో వార్డు లో ఉన్న రామాలయాన్ని దర్శించుకుని ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం భారత్ మాట్లాడుతూ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి నార్కట్ పల్లి గ్రామాన్ని అభివృద్ధి పదం వైపు నడిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాశం శ్రీనివాస్ రెడ్డి. సార్ సత్తయ్య, పుల్లెంల అచ్చాల్ గౌడ్, బొంబాయి నరసింహ, పుల్లెంల లింగయ్య, రాగారపు బిక్షపతి విజయలక్ష్మి, వేముల నరసింహ, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి



**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని బండ్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండ గణేష్ అన్నారు. ఆదివారం దుబ్బ తండాలో ఇంటిటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ బీసీ బిడ్డను,యువకుడిని ప్రజలు నమ్మి అవకాశం ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అండతో గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తాను అని గణేష్ అన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే మందుల సామేలు చొరవతో అభివృద్ధి పట్ల గ్రామ ప్రజల్లో ఆశలు పెరిగాయని, ఆ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతోనే బరిలోకి దిగానని తెలిపారు.గ్రామ ప్రజలు డిసెంబర్ 11న రింగు గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.

# ఆత్మహత్యలు వద్దు.. పోరాడి హక్కులు సాధించుకుందాం

హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపరిచే విషయంలోఅన్యాయం జరిగిందని నిప్పంటించుకొని హైదరాబాదులో ఆత్మహత్యకి పాల్పడిన ఈశ్వర చారిని స్మరిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హుజూర్నగర్ పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డు చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు మాట్లాడుతూ బీసీల కోసం తన ప్రాణాలర్పించిన ఈశ్వర్ చారి ప్రతి బీసీ గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఆత్మహత్యలు వద్దని పోరాడి బీసీ హక్కులు సాధించుకుందాం అన్నారు.ఆయన ప్రాణ త్యాగాన్ని గుర్తించి ప్రభుత్వం వారి కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా అందించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా బీసీ ఉద్యమం ఏ స్థాయిలో ఉందో ప్రభుత్వం గుర్తించాలన్నారు.బీసీ రిజర్వేషన్ కోసం తన ప్రాణాలర్పించిన ఈశ్వర చారి కి జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ నుండి నివాళులర్పిస్తు వారి కుటుంబానికి ఆయన సానుభూతి తెలియజేశారు. భవిష్యత్తులో ఎవరు



కూడా ఇటువంటి నిర్ణయాలు తీసుకోకూడదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు, లక్కవరం గ్రామ అధ్యక్షులు ఓరుగంటి మధు, చేపూరి నరసింహ చారి, చిలక రాజ్ అజయ్ కుమార్, కర్నే కృష్ణ, శెట్టి శ్రీనివాస్, వట్టికూటి శ్రీనివాస్ గౌడ్, కొట్టు శేఖర్, ఎస్.కె.హసన్మియా, జి సైదులు యాదవ్, కాలువ పెద్ద వెంకటేశ్వరావు బ్రహ్మచారి, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే సస్పెండే



**మునగాల,మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేస్తే పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరుగుతుందని విజయ రాఘవపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గోదేశి నాగేశ్వరరావు ఆదివారం అన్నారు, మునగాల మండల పరిధిలోని విజయ రాఘవపురం గ్రామం లో కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకంగా పనిచేస్తున్నందున గుండు శివ కుమార్, గుండు సతీష్, సుంకర వెంకటేశ్వర్లు ను సస్పెండ్ చేస్తున్నట్టు గ్రామ పార్టీ అధ్యక్షులు , మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి కి సస్పెండ్ ఆర్డర్ ని అందించినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బచ్చు అశోక్, మండల ప్రధాన కార్యదర్శి బత్తిని లక్ష్మీనారాయణ, సోమపంగు బుచ్చి రాములు నెమ్మని రవి, కత్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి లో భక్తజన సందోహం



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. ఆలయంలో నిత్య ఆరాధనలు సాంప్రదాయకంగా జరిగాయి. ఆదివారం సెలవు రోజు కావడంతో అధిక సంఖ్యలో స్వామి వారి ఆలయానికి భక్తులు విచ్చేశారు..దీంతో ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి నెలకొంది..క్యూ లైన్లో భక్తులు బారులు తీరారు.ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు రెండు గంటల సమయం,ప్రత్యేక ప్రవేశ దర్శనానికి దాదాపు గంట సమయం పడుతుంది.ఆర్జిత సేవలు, నిత్యా పూజల్లో పాల్గొని భక్తులు మొక్కులు తీర్చుకుంటున్నారు.భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి.నిత్యా కల్యాణం,లడ్డు ప్రసాదం కౌంటర్లు,సత్యనారాయణ స్వామి వ్రత మండపం,కొండక్రింద కల్యాణ కట్ట,పుష్కరిణి,వాహనాల పార్కింగ్ వద్ద భక్తుల సందడి నెలకొంది.

## మరోసారి ఆశీర్వదించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా



వలిగొండ, మేజర్ న్యూస్: మండల పరిధిలోని వెల్వర్తి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పసల అన్న మెరి కి ఉంగరం గుర్తు రావడం జరిగింది. ఆదివారం ప్రచారం ప్రారంభించి గ్రామంలోని ఓటర్లను కలిసి ఓటును అభ్యర్థించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి మరొకసారి ఆశీర్వదించి గెలిపిస్తా గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. అంతేకాకుండా గ్రామ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని మరొకసారి గెలిపించాలని వెల్వర్తి ఓటర్లను ఆమె కోరారు.

## అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి రూ.5లక్షలు విరాళం



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి గ్రామ మాజీ సర్పంచ్ అంతటి పద్మ రమేష్ గౌడ్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారి గర్భగుడి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు విరాళంగా అందజేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు అనంతరం తెల్సూరి మల్లేష్ గురుస్వామి కుమారుడు మనీ చరణ్ తేజ్ కు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, మేడి కృష్ణ కాడారి మల్లేశం తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సాయం అందజేత



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** పట్టణం లో హనుమాన్ వాడ గురుకుల పాఠశాల దగ్గర ఉన్న దుర్గమ్మ తల్లి పండుగ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు ప్రతి సంవత్సరం నిర్వహించే దుర్గమ్మ తల్లి అమ్మవారి పండుగకు ఆహ్వానించడం జరిగింది .పోలిశెట్టి అనిల్ కుమార్. మాజీ కౌన్సిలర్. జిల్లా గ్రంథాలయం డైరెక్టర్ వెళ్లి అమ్మవారిని దర్శించుకొని నే వడ్డెర సంఘానికి పోలిశెట్టి ఫౌండేషన్ నుంచి 5000/- రూపాయలు కానుకగా సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం సభ్యులు రాజు ఎల్లేష్ ఎల్లయ్య నరసింహ దుర్గ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేద్దాం.. పులిగిల్ల ప్రగతికి బాటలు వేద్దాం



**వలిగొండ, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఉన్నత విద్యావంతునికి అవకాశం ఇచ్చి పులిగిల్ల ప్రఖ్యాతికి బాటలు వేద్దాం అని స్వతంత్ర అభ్యర్థి బండారి స్వప్న రాము అన్నారు. ఆదివారం ప్రచార కార్యక్రమంలో భాగంగా ఓటర్ల వద్దకు వెళ్లి చదువుకున్న ఉన్నతమైన నాయకుడికి ఓటు వేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని అందుకోసం ఫుట్ బాల్ గుర్తుకు తమ అమూల్యమైన ఓటుని వేయాలని వారు కోరారు. రాజకీయ అనుభవం లేని వ్యక్తులకు ఓటు వేసి తన ఓటు బ్యాంకును వృధా చేసుకోవద్దని తెలిపారు. మీ ఆశీర్వాదంతో గెలిపించినట్లయితే మొట్టమొదటగా గ్రామాన్ని కోతుల బెడదనుండి పరిష్కారం చూపే మార్గాన్ని ఎంచుకుంటామని వారు తెలియజేశారు. అంతేగాక గ్రామ సమస్యలే నా సమస్యలుగా పరిగణించి వాటి పరిష్కరించడంలో అహర్నిశలు కృషి చేస్తానని తెలియజేశారు

## స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా అభివృద్ధి చేసే నాయకులకు ఓటు వేయాలని శివన్నగూడ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రాపోలు యాదగిరి అన్నారు. ఆదివారం శివన్న గూడ గ్రామంలో రాపోలు యాదగిరి ఆధ్వర్యంలో ఓటు హక్కు పై గ్రామ ప్రజలకు ఓటు హక్కు చైతన్య సభను నిర్వహించారు. ప్రముఖ ఫోక్ సింగర్ మనసుపాట మహేష్ కళాబృందంతో ఓటు హక్కు పై పలు గీతాలు ఆలపిం చారు. ఈ సందర్భంగా ప్రజలకు వజ్రాయుధమైన ఓటు హక్కు విలువను గ్రామ ప్రజలకు వివరించారు. ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛ వాతావరణంలో బుల్లెట్ లాంటి ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచిం చారు. ఓటు హక్కు చైతన్య యాత్రను తిలకించడానికి శివన్నగూడ గ్రామ ప్రజ లు భారీగా తరలివచ్చారు. తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానేతప్ప గ్రామపంచాయతీనుంచి చిల్లి గవ్వ ఆశించనట్లు ఆయన తెలిపారు.

## ప్రచారంలో హెూరేత్తిస్తున్న సంతోష్ యాదవ్



**మర్రిగూడ ,మేజర్ న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఎరుగండ్లపల్లి సర్పంచ్ అభ్యర్థి వల్లంల సంతోష్ యాదవ్ గ్రామంలో యూత్ నాయకులతో కలిసి ప్రచారాన్ని హెూరెత్తిస్తున్నారు. మహిళలతో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. కొన్ని సంవత్సరాలుగా గ్రామ అభివృద్ధి కోసం తాను చేసిన సేవలకు ప్రజలు భ్రమరదం పడుతున్నారు. సర్పంచిగా ఆశీర్వదించండి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఓట్లను సంతోష్ యాదవ్ అభ్యర్థిస్తున్నారు. బ్యాట్ గుర్తుకే మన ఓటు అంటూ గ్రామ ప్రజలకు సింబల్ చూపిస్తూ మహిళలు ఓటర్ల గుర్తింపుని చూపిస్తున్నారు. యూత్ నాయకులుగా సామాజిక కార్యకర్తగా గ్రామ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన సంతోష్ యాదవ్ కి ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తుంది. ఈనెల 11వ తారీఖున సర్పంచ్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో గ్రామంలో సంతోష్ యాదవ్ గెలుపొందే దిశగా తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు.

# ఎమ్మెల్యే సహకారంతో చొల్లేడును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

## చొల్లేడు సర్పంచ్ అభ్యర్థి ముప్ప రవీందర్ రెడ్డి



**మునుగోడు,మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే సహకారంతో చొల్లేడు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని చొల్లేడు గ్రామం కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి ముప్ప రవీందర్ రెడ్డి ఓటర్లకు తెలిపారు.ఆదివారం చొల్లేడులో ఆయన తన ప్యానెల్ వార్డు సభ్యులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తన గుర్తు బ్యాట్ గుర్తును ఓటర్లకు చూపిస్తూ అభ్యర్థించారు. ఇంటింటి ప్రచారం, ప్రజలతో నేరుగా మాట్లాడినారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నదని,స్థానికంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి సహకారంతో గ్రామంలో సీసీ రోడ్లు, మురికి కాల్వలు అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు నమ్మితే మాట తప్పను, అభివృద్ధి ఆగిపోయిన చోట నుంచి తిరిగి ప్రారంభిస్తానని తెలిపారు. గ్రామంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి కేంద్రం, మహిళల కోసం స్వయం ఉపాధి శిక్షణలు, వృద్ధులకు తదితర వర్గాలకు ప్రభుత్వం అందించే పథకాలు సమగ్రంగా అందే విధంగా పనిచేస్తానని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బుడిగపాక రవి, మాజీ సర్పంచులు జెనిగల సత్తయ్య,ఉప సర్పంచ్ గోదల శంకర్ రెడ్డి,ముప్ప ఎల్లారెడ్డి,జెనిగల ముత్యాలు,వాలే నాగరాజు, జనగాం విజయలక్ష్మి స్వామి, భూషిపాక శివ కుమార్, బుడిగపాక మహేష్,మద్ది పారి జాత, వనం విజయ, జింకల నరసింహ,వనం వినోద్,వంగూరి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# సుంకిశాల అభివృద్ధికి పాటుపడండి

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు లక్ష్మి శివయ్య గౌడ్



**వలిగొండ, మేజర్ న్యూస్:** భవిష్యత్ తరాలకు ఉపయోగపడే సేవ చేసే నాయకుడిగా నేను ముందుకు వస్తున్నాను మీరు ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి, గ్రామాభివృద్ధికి పాటుపడే వ్యక్తిని గెలిపించాలని సుంకిశాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు లక్ష్మీ శివయ్య గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పనిచేసినప్పుడు గ్రామాన్ని ఏ విధంగా అభివృద్ధి చేసమో మీ అందరికీ తెలుసు అని,అప్పుడప్పుడు వచ్చి ఐదు పదివేలు ఇచ్చే వారి ప్రలోభాలకు లొంగకుండా అభివృద్ధి చేసే నాయకుల్ని ఎన్నుకోవాలని ఆయన తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్లను సైతం గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ ఈతాప రాములు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో శ్రీహరి పుత్ర అయ్యప్ప స్వామి సన్నిధానంలో తెలుసూరి మల్లేష్ గురు స్వామి పెద్ద కుమారుడు మని చరణ్ తేజ్ జన్మదిన సందర్భంగా అయ్యప్ప స్వామి మాలాధారులకు అన్నదాన కార్యక్రమం, సన్నిధానంలో మహా పడిపూజ కార్యక్రమం రుద్రాల గోపాల్ గురుస్వామి కరకములచే అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప దీక్షాపరులకు భక్త బృందానికి స్వామివారి తీర్థ ప్రసాదములు ఇచ్చి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లేష్ గురుస్వామి మాట్లాడుతూ మానసిక ప్రశాంతత కేవలం దైవ సన్నిధిలో మాత్రమే దొరుకుతుందని ఈ రకంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతి గ్రామంలో ప్రతిచోట నిర్వహించాలని భక్తి మార్గంలో సన్మార్గం దొరుకుతుందని ఈ సందర్భంగా అన్నారు, వీరి వెంట సన్నిధాన పీఠాధిపతి కదారి మల్లేష్ గురుస్వామి, గంట్ల రామ్ రెడ్డి గురుస్వామి, నేరటి మల్లేష్ గురు స్వామి, గుర్రం ముత్తయ్య గురుస్వామి, కదారి గణేష్ గురు స్వామి, తెలుసూరి వరుణ్ తేజ్ మణికంఠ స్వామి, కదారి పాపయ్య స్వామి కదారి సాయి శంకర్ స్వామి సన్నిధాన అయ్యప్ప దీక్షాపరులు మండలంలోని పలు గ్రామాల దీక్షాపరులు పాల్గొని విజయవంతం చేశారు.

# సాయి ఈశ్వర చారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**మునగాల,మేజర్ న్యూస్** :బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ పెట్రోల్ పోసుకొని మరణించిన సాయి ఈశ్వర చారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ప్రభుత్వాన్ని ఆదివారం పత్రికా ప్రకటనలు డిమాండ్ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టసభల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఉద్దేశంతో సాయి ఈశ్వర చారి మరణం బాదేసిందని ఇప్పటికైనా బీసీలు సిగ్గు శరం తెచ్చుకుని పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు నాటి తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంతాచారి మరణిస్తే నేటి బీసీ ఉద్యమంలో సాయి ఈశ్వర చారి మరణంతోనైనా ప్రభుత్వాలు కళ్ళు తెరవాలని బీసీ సంఘాల నాయకులు ఏకతాటిపై నిలిచి రిజర్వేషన్లు సాధించుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు 50% కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బ్యాట్ గుర్తుకు ఓటు వేయండి.. గ్రామాభివృద్ధికి తోడ్పడండి..



**వలిగొండ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పులిగిల్ల గ్రామ రెబల్ సర్పంచ్ అభ్యర్థి బండారి స్వప్న రాము కి బ్యాట్ గుర్తు వచ్చింది ఆదివారం గ్రామంలో ప్రచారం ప్రారంభించి ఓటర్లను ఓటు ను అభ్యర్థించారు అనంతరం సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అంతేకాకుండా విద్యావంతులుగా తనకున్న అనుభవంతో గ్రామ సమస్యలను పరిష్కరిస్తానని ఈసందర్భంగా అన్నారు అంతేకాకుండా గ్రామ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని గ్రామంలోని ఉన్న సమస్యలను ప్రభుత్వంతో మాట్లాడి నిధులు తీసుకొచ్చి పరిష్కరిస్తానని అన్నారు పులిగిల్ల గ్రామ ఓటర్లు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు

# మరోసారి గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా: మద్దెల మంజుల



**వలిగొండ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కేర్చిపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మద్దెల మంజుల నాగరాజు కు కత్తెర గుర్తు రావడం జరిగింది ఆదివారం ప్రచారం ప్రారంభించి గ్రామంలోని ఓటర్లను కలిసి ఓటును అభ్యర్థించి కత్తెర గుర్తుకు ఓటు వేసి మరొకసారి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు అంతేకాకుండా గ్రామ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని మరొకసారి గెలిపించాలని కేర్చి పల్లి గ్రామ ఓటర్లను ఆమె కోరారు.

# ఓటర్లను భయపడితే క్రిమినల్ కేసులు తప్పవు: ఎస్సై ప్రవీణ్ కుమార్



**మునగాల,మేజర్ న్యూస్:** ఈనెల 14న జరగబోయే పోలింగ్ సందర్భంగా ఓటర్లను ఎవరైనా భయ భ్రాంతులకు గురి చేస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా, స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఆయన మండల ప్రజలకు సూచించారు.పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు మండల వ్యాప్తంగా గ్రామాలలో భద్రత పెంచామన్నారు. ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా మండల ప్రజలను ఎస్సై కోరారు. ప్రశాంతమైన వాతావరణంలో మండల వ్యాప్తంగా పోలింగ్ నిర్వహించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా ఎస్సై మండల ప్రజలను కోరారు.

# పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుకు 3 అవార్డులు




**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** కర్నాటక రాష్ట్ర అర్బన్ బ్యాంకుల ఫెడరేషన్, బ్యాంకర్ మీడియా అసోసిమేషన్ ఆద్వర్యంలో భారత్ నెట్ వర్క్ గ్రూప్ దక్షిణ భారత కోఆపరేటివ్ బ్యాంకులకు ప్రధానం చేసే అవార్డులలో 2025 సంవత్సరానికిగాను పోచంపల్లి కో-ఆపరేటవ్ అర్బన్ బ్యాంకుకు 3 అవార్డులు దక్కాయి. బెస్ట్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, బెస్ట్ సీఈఓ ఆఫ్ ద ఇయర్ సీఈఓ సీత శ్రీనివాస్ కి, బెస్ట్ ఎన్ పి ఏ మేనేజ్మెంట్ అవార్డులను ఆదివారము బెంగళూరులో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో భారత నెట్వర్క్ వారి చేతుల మీదుగా బ్యాంకు చైర్మన్ తడకరమేష్, వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, సి.ఇ.ఓ సీత శ్రీనివాస్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్లు కర్నాటి బాల సుబ్రమణ్యం, ఏలె హరిశంకర్, సూరపల్లి రమేష్, రాపోలు వేణు, గుండు కావ్య, కర్నాటి భార్గవి, కొండమడుగు ఎల్లస్వామి, మక్తాల నర్సింహ, బిట్టు బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన బుజ్జగింపుల పర్వం

**సంస్థాన్ నారాయణపూర్, మేజర్ న్యూస్:** సంస్థాన్ నారాయణపురం మండలంలో ఉపసంహారణ పర్వం మొదలైంది. పోలింగ్‌కు ముందుగానే బరిలో నిలిచిన అభ్యర్థులను ఉపసంహరించుకోవాలని కోరుతూ ప్రధాన పార్టీల నాయకులు, స్థానిక పెద్దలు బుజ్జ గింపుల పర్వాన్ని మొదలుపెట్టారు. నారాయణపురం మండల వ్యాప్తంగా 31 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను 164 మంది నామినేషన్ వేయగా 260 వార్డు స్థానాలకు 712మంది నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో మూడు గ్రామపంచాయతీ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. ఈ నెల 9న విత్ డ్రాలు ఉండడంతో బరిలో ఉన్న సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులు పోటీదారులను విత్డ్రాల్ చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ఎన్నికలలో ఊహించిన దానికంటే ఎక్కువ మంది స్వతంత్ర అభ్యర్థులు రంగంలోకి దిగడంతో ప్రధాన ప్యానెళ్లకు మద్దతు ఇచ్చే అభ్యర్థుల గెలుపు పై ప్రభావం పడే అవకాశం ఏర్పడింది. పోటీదారులను పోటీ నుంచి విరమించుకునేందుకు అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు, అలాగే బలమైన స్వతంత్ర అభ్యర్థులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రధానంగా నామినేషన్ వేసిన కొందరు అభ్యర్థులకు భవిష్యత్తులో మరో పదవి ఇస్తామని లేదా తదుపరి ఎన్నికల్లో మద్దతు ఇస్తామని హామీలు ఇస్తున్నారు. అత్యంత మొండిగా గెలుపు అవకాశాలు ఉన్నట్లు భావిస్తున్న అభ్యర్థులు తమ పోటీ నుంచి



తప్పుకోవడానికి ఎంతో కొంత నగదు లేదా ఇతర ప్రయోజనాలను ఇచ్చి పోటీ నుంచి తప్పించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇది కేవలం సర్పంచ్ స్థానాలకే కాకుండా, కీలకమైన వార్డుల్లో కూడా ఈ 'డబ్బు ఆఫర్' రాజకీయం నడుస్తోంది. మరోవైపు "మనవాళ్లకు మద్దతు ఇద్దాం" అంటూ సామరస్యపూర్వకంగా సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. పోటీ తీవ్రతను బట్టి చివరి నిమిషంలో ఎవరు బరిలో ఉంటారు. ఎవరు తప్పుకుంటారు. అనే అంశంపై ఉత్కంఠ నెలకొంది.

## శివారెడ్డి గూడెం సర్పంచ్‌గా బొక్క మల్లారెడ్డి ఏకగ్రీవం



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని శివారెడ్డి గూడెం గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన బొక్క మల్లారెడ్డి ఏకగ్రీవమయ్యారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అఖిలపక్ష పార్టీలు అందరూ కలిసి బొక్క మల్లారెడ్డిని ఏకగ్రీవం చేశారు. శనివారము ఎన్నికల రిటర్నింగ్ అధికారి వారికి ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తనను ఏకగ్రీవంగా చేసిన గ్రామ ప్రజలకు ,నాయ కులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని వారు అన్నారు. అదేవిధంగా 1వ వార్డు సభ్యులుగా చిలుకల సంతోష్ యాదవ్ కాంగ్రెస్,4వ వార్డు సభ్యులుగా కందాడి విజయలక్ష్మి విష్ణువర్ధన్ రెడ్డి కాంగ్రెస్, 8వ వార్డు సభ్యులుగా బొక్క వెంకట్ రెడ్డి బిఆర్ఎస్ ,9వ వార్డు సభ్యులుగా బొక్క సంతోష్ రెడ్డి బిఆర్ఎస్ లు ఏకగ్రీవమయ్యారు.

## రత్లావత్ అంజ్య నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శ



**దేవరకొండ, మేజర్ న్యూస్:** దేవరకొండ మండలంలోని ఎర్రబిచ్చ్య తండాకు చెందిన రత్లావత్ అంజ్య నాయక్ మరణించిన విషయం తెలుసుకొని ఆదివారం వారి స్వగృహంలో రత్లావత్ అంజ్య నాయక్ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి, బాధిత కుటుంబానికి పరామర్శించి,బరోసా కల్పించిన ఎమ్మెల్యే బాలు నాయక్ .వారితో పాటు మండల అధ్యక్షులు లోకాసాని శ్రీధర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, మాజీ ఎంపీపీ గోవింద్ యాదవ్ , మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి,నాయకులు హరిలాల్ నాయక్, రాంబాబు, సామ్య నాయక్, మోతీలాల్, దాస్రు,గోపాల్ నాయక్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లోకి భారీ వలసలు



**చింతపల్లి, మేజర్ న్యూస్ః** చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామపంచాయతీ లోని మైనార్టీ నాయకులు, జిల్లా నాయకులు కొండూరు. శ్రీనివాస్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొండూరు .శ్రీనివాస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గోడ కొండ్ల సర్పంచ్ అభ్యర్థి మల్లోజు. జగన్ కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారికి సూచించారు. అజీమ్, బిఆర్ఎస్ నాయకులు, తదిత రులు ఉన్నారు. అదేవిధంగా నాగార్జునసాగర్ హైవే మాల్ మార్కెట్లో బిఆర్ఎస్ నాయకులు భారి ర్యాలీ నిర్వహించారు. బి.పులి రాజ్ గౌడ్, మల్లోజు గోపి, నిరంజన్ గౌడ్, కంకణాల. రాజు, అజీమ్ , అజీజ్ ,అరిఫ్, ఫయాజ్ ,సమ్మద్ , సాహిద్ , సద్దాం తదితరులు ఉన్నారు.

## కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించండి.. నిస్వార్థంగా సేవ చేస్తా



**వలిగొండ, మేజర్ న్యూస్ః** మండల పరిధిలోని ముద్దాపురం గ్రామ రెబల్ సర్పంచ్ అభ్యర్థి సూది అనూష రాజశేఖర్ రెడ్డి కి కత్తెర గుర్తు రావడం జరిగింది ఆదివారం శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహా స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించి గ్రామంలోని ఓటర్లను కలిసి ఓటు అభ్యర్థించారు అనంతరం సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే మా కర్తవ్యం అని కీర్తిశేషులు మా మామ సూది నర్సిరెడ్డి గ్రామ అభివృద్ధి కోసం ఆయన పరితపించేవాడని గ్రామ సర్పంచ్ గా గెలుపొంది గ్రామానికి సేవ చేయాలనే సంకల్పం ఉండేదని ఈ ఎన్నికల్లో ముద్దాపురం గ్రామ ప్రజలు నన్ను గెలిపిస్తే మా మామ ఆశయం కోసం నిస్వార్థంగా సేవ చేస్తానని గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు ముద్దాపురం గ్రామ ఓటర్లు కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు విస్తృత ప్రచారం..!

**మర్రిగూడ ,మేజర్ న్యూస్:**



నూతనంగా ఏర్పడ్డ రాజుపేట గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికోడాల వెంకటరెడ్డి గడపగడపకు విస్తృత ప్రచారాన్ని ముమ్మరం చేశారు. కొన్ని సంవత్సరాల గ్రామపంచాయతీ ప్రతిభివృద్ధి కార్యక్రమంలో వెంకటరెడ్డి కీలకపాత్ర పోషించిన విషయం మండల ప్రజలకు తెలిసిందే. ఆదివారం మహిళలతో మమేకమై గ్రామపంచాయతీలో విస్తృతంగా పర్యటించారు. లేడీస్ హ్యాండ్ బ్యాగ్ గుర్తుకే మన ఓటు అంటూ ప్రజలు నినందించారు. ఆ గ్రామ పంచాయతీ ప్రజల నుండి వస్తున్న అపూర్వ స్పందనతో స్థానిక సంస్థల్లో కొడాల వెంకటరెడ్డిని తిరుగులేని నాయకుడిగా నిలబెడుతుందని పలువురు రాజకీయ విశ్లేషకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అనంతరం వెంకటరెడ్డి మాట్లాడుతూ రాజుపేట తండాని గ్రామంగా కాకుండా కుటుంబంగా భావిస ్తున్నట్లు ఆయన తెలిపారు. తానుచేసిన మంచే తిరిగివస్తుందని ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బిచ్చు నాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోడాల అల్వాల్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు ,యూత్ నాయకులు , కార్యకర్తలు, ప్రజలు భారీగా హాజరయ్యారు.

## సైబర్ నేరాలపై అవగాహన



**అడ్డగూడూర్, డిసెంబర్ 7 మేజర్ న్యూస్** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో సైబర్ నేరాల పై ఎస్ ఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సైబర్ నేరాలపైఅవగాహన కల్పించారు.అలాగే ఎన్నికల్లో అభ్యర్థులు డబ్బులు, మద్యం పంచినా సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారిపేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కసారి ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా చౌల్లేడు సర్పంచ్ అభ్యర్థి వంగూరి అశోక్



**మునుగోడు,మేజర్ న్యూస్:**ఒక్కసారి ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తానని చౌల్లేడు గ్రామం కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి వంగూరి అశోక్ ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం మండలంలోని చౌల్లేడు గ్రామంలో తన ప్యానెల్ సభ్యులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గడప గడపకు వెళుతూ ఓటర్లను కలుసుకుంటూ ప్రజల సమస్యలను తెలుసుకొన్నారు. గ్రామాభివృద్ధే లక్ష్యం గా తమను గెలిపించాలని అశోక్ ప్రజలను కోరారు.గ్రామంలో చెరువు పునరుద్ధరణ, శుద్ధి నీటి సరఫరా, సీసీ రోడ్లు, కాల్వలు, పేదలకుఇందిరమ్మ గృహాలు, యువతకు ఉపాధి అవకాశాల కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.సర్పంచ్ పదవి బాధ్యత కాదని సేవ అని, ప్రజల విశ్వాసమే తనశక్తి అని అశోక్ తెలిపారు. ప్రచారంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు పాల్గొని ఐక్యతకు సంకేతంగా అశోక్‌కు మద్దతు ప్రకటించారు.

# పోలీస్ రికార్డులోకి ఎక్కి భవిష్యత్తు అంధకారం చేసుకోవద్దు

## దేవరకొండ డిఎస్పీ శ్రీనివాసరావు




**మర్రిగూడ ,మేజర్ న్యూస్:** సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో కోడ్ అమల్లో ఉండగా యువత కోడు ఉల్లంఘన కేసులో పోలీస్ రికార్డులోకి ఎక్కి భవిష్యత్తు అంధకారం చేసుకోవద్దని దేవరకొండ డిఎస్పి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం మర్రిగూడ మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శాంతియుత ఎన్నికల నిర్వహణ అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాజకీయాలు శాశ్వతం కాదని ప్రజలు ముఖ్యమని ఎన్నికల సమయంలో అల్లర్లు సృష్టించొద్దని అవగాహన సదస్సుకు హాజరైన సర్పంచ్ అభ్యర్థులకు, యువతకు సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు డబ్బుకు మద్యానికి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఎన్నికల కోడ్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని యువతకు మండల ప్రజలకు డిఎస్పి సూచించారు. మండలంలో ఎక్కడైనా అవాంఛనీయమైన సంఘటనలు జరిగితే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని స్థానిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని ఈ సందర్భంగా డిఎస్పీ యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ దూది రాజు, స్థానిక ఎస్సై మునగాల కృష్ణారెడ్డి, పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు యువత ఉన్నారు.

## పజల నాయకుడు పులిమామిడి నర్సిరెడ్డి



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** విద్యార్థి నాయకుడిగా ప్రస్థానం మొదలుపెట్టి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ముద్ర వేసుకున్న పులిమామిడి నర్సిరెడ్డి ప్రస్థానం ఎరగండ్లపల్లి గ్రామ ప్రజలకు కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. మూడు సంవత్సరాల నుండి గ్రామ ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ అన్నా అని పిలిస్తే తక్షణమే సహా యం చేసే గుణం నర్సిరెడ్డిది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా గ్రామంలో యువత ఐకాన్ గా ఆయనకు పేరుంది. ఆదివారం గ్రామ ప్రజలతో మమేకమై గడపగడప తిరుగుతూ సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధికి పరుగులు పెట్టిస్తానని ఆయన హామీ ఇచ్చారు. మంచినీటి సౌకర్యం కోసం మూడు బోర్లు, మహిళల సంస్కృతిక కార్యక్రమాల కోసం ఆర్థిక సహాయం, నిరుద్యోగితంతోఉన్న యువతకు అవేర్నెస్ కార్యక్రమాలు పండుముసలి విశ్రాం తర సమయం కోసం బెంచీలను గ్రామంలో పలుచోట ఏర్పాటు చేయించాడు నర్సిరెడ్డి. ఎర్రగండ్లపల్లి గ్రామంలో పులిమామిడి నర్సిరెడ్డి కి ఉన్న ఫాలోయింగ్ ఆయన గతంలో చేసిన అభివృద్ధికి నిదర్శనం. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను వేడుకుంటున్నారు.

## అభివృద్ధినిచూసి ఆశీర్వదించండి



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** డిసెంబర్ 14న జరిగే రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో ఇస్కబావిగూడెం గ్రామపంచాయతీలో కెసిఆర్ పదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి తనను ఆశీర్వదించి గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలిపించాలని బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి తంగేళ్ల లలిత సీతారాంరెడ్డి అన్నారు. ఆదివారం తన మద్దతుదారులతో కలిసి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి తంగేళ్ల లలిత సీతారాంరెడ్డి ఎన్నికల ప్రచార రథాన్ని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నిమ్మల నవీన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిక్షణం గ్రామ అభివృద్ధిని ఆకాంక్షించే భారత రాష్ట్ర సమితి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తంగెళ్ల లలిత సీతారాంరెడ్డి కత్తెర గుర్తుపై తమ అమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## కాంగ్రెస్ లోకి బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి

సంస్థాన్ నారాయణపూర్. మేజర్ న్యూస్ః

బిఆర్ఎస్ పార్టీకి చేదు అనుభవం ఎదురైంది. నారాయణపూర్ మండలం మల్లారెడ్డిగూడెంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జనకల జనార్ధన్, వార్డ్ మెంబర్ సిరిపంగి పెద్దులుతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని మునుగోడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ప్రతి గడప గడపకు సంక్షేమ పథకాలు



**మునుగోడు,మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో ప్రతి గడప గడపకు సంక్షేమ పథకాలు అందుతాయనీ ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపును కాంక్షిస్తూ వివిధ గ్రామాల్లో విస్తృత ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సర్పంచ్ అభ్యర్థులకు,వార్డు సభ్యులకు వచ్చిన గుర్తులను ఓటర్లకు చూపిస్తూ అభ్యర్థించారు. ప్రధాన వీధులు, కాలనీల్లో ఇంటింటి తిరుగుతూ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఇవ్వాలని ఓటర్లను ఆయన కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిని నిజాయితీగా ముందుకు తీసుకెళ్లగలిగేది కేవలం కాంగ్రెస్ పాలన మాత్రమే అన్నారు. ప్రజలకు అందని సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాలంటే కాంగ్రెస్ అభ్యర్థులు గెలవాలని పేర్కొన్నారు.గ్రామంలో తాగునీటి సమస్యలు, మురుగు కాల్వల అభివృద్ధి, రహదారుల పనులు, పేదలకు గృహాలు, రైతుల సమస్యలు, యువతకుఉపాధి అవకాశాలను క్రమబద్ధంగా అమలు చేసే బాధ్యతను కాంగ్రెస్ తీసుకుంటుందని తెలిపారు.ప్రచారం సందర్భంగా గ్రామ ప్రజలు తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు పార్టీ తరఫున హామీలు ఇచ్చారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ ప్రజలు ఈసారి మార్పు దిశగా ఆలోచిస్తున్నారని, కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులకు గ్రామస్థుల నుంచి మంచి స్పందన వస్తోందని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## రెండో విడత ఎన్నికల సిబ్బందికి రాండమైజేషన్

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ః** నల్గొండ జిల్లాలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న మిర్యాలగూడ డివిజన్లో విధులు నిర్వహించనున్న సిబ్బంది ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని ఆదివారం గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు, ఐఏఎస్ అధికారి కొర్ర లక్ష్మి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించడం జరిగింది.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో పాటు, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య,జెడ్ పి సి ఈ ఓ శ్రీనివాస రావు,డి ఈ ఓ భిక్షపతి లు హాజరైన ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని మండలాలలో విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ నిర్వహించారు. కాగా రెండవ విడత మిర్యాలగూడ డివిజన్లోని అడవిదేవులపల్లి ,అనుముల, దామరచర్ల ,మాడుగులపల్లి, మిర్యాలగూడ, నిడమనూరు, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, త్రిపురారం ,వేములపల్లి మండలాలలోని 2,418 పోలింగ్ కేంద్రాలలో రెండవ విడత ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలలో విధులు నిర్వహించేందుకు పివో ,ఓపిఓ రెండవ ఓపిఓ, మూడవ ఓపిఓలు మొత్తం కలుపుకొని 2898 మంది పివోలు, 3334 మంది ఓపిఓలు (20 శాతం రిజర్వ్ కలిపుకొని) అవసరం కాగా, ఆ మేరకు ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించడం జరిగింది. మొత్తం 2418 టీములు ఈ రెండవ విడత ఎన్నికలలో విధులు నిర్వహించనున్నాయి..కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్ ,ఈ -జిల్లా మేనేజర్ దుర్గారావు, నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ ప్రతినిధి ప్రేమ్, పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి



**చింతపల్లి, మేజర్ న్యూస్:** ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తాననీ గోడకొండ్ల గ్రామం బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి మల్లొజు. జగన్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఆదివారం ఆయన తన ప్యానెల్ వార్డు సభ్యులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీలు ఇంటింటి తిరుగుతూ ప్రజలను కలుసుకుని మద్దతు కోరారు.గ్రామం కోసం పని చేసే నాయకత్వం అవసరం అన్నారు. మీ ఓటు పట్ల నేను బాధ్యత వహిస్తానన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాలను కల్పిస్తానన్నారు.గ్రామంలో తాగునీరు సమస్య, కాల్వలు, వీధుల్లో స్ట్రీట్‌లైట్లు, పేదలకు గృహాలు, రైతులకు సాగునీరు, యువతకు మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు వంటి సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్తా అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నయువత, మహిళలు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన పోరాడే పార్టీ అభ్యర్థిని గెలిపించాలి



**నూతనకల్, మేజర్ న్యూస్ః** ప్రజల పక్షాన పోరాడే సిపిఐ (ఎం) పార్టీ బలపరిచిన అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, కొలి పోలిశెట్టి యాదగిరిరావు లు కోరారు. ఆదివారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు.ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేసే పార్టీ సిపిఐ(ఎం) అని అన్నారు.రైతు రుణమాఫీ, పండించిన పంటకు గిట్టుబాటు ధర,సాగునీటి కోసం మండలంలో అనేకసార్లు ఉద్యమాలు చేపట్టిన పార్టీ అని అలాంటి పార్టీ బలపరిచిన అభ్యర్థి అంజపల్లి నరసమ్మ ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం,మండల కమిటీ సభ్యులు బత్తుల తిరుమలేష్,తొట్ల లచ్చయ్య,బొజ్జ శ్రీను,బత్తుల శ్రీను,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి



నార్కట్ పల్లి, మేజర్ న్యూస్: శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని నార్కట్ పల్లి ఎస్సై కాంతి కుమార్ ఏర్పాటు చేసిన దానికి ముఖ్య అతిథిగా చిట్యాల సిఐ నాగరాజు విచ్చేసి పార్టీ కార్యకర్తలు, సర్పంచ్ అభ్యర్థులు, వార్డు మెంబర్లు, ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే అభ్యర్థులపై విచారణ కేసులు అభ్యర్థిత్వ రద్దు వంటి చర్యలు జరుగుతాయి సోషల్ మీడియాలో పుకార్లు రెచ్చగొట్టే పోస్టులు తప్పుడు వార్తలు వీడియోలు పంచితే చట్ట విరుద్ధంగా చర్యలు చెప్పమని పోలీసులు ఎస్ఏ పారా మీ భద్రత కోసం ఎటువంటి సమస్య వచ్చినా నార్కట్ పల్లి సీఐ ఎస్ఐని 100 కాల్ చేయాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో దూదిమెట్ల సత్తయ్య వేముల నరసింహ రథారపు బిక్షపతి. నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.